క్లుప్తంగా

సొంత నిధులతో ట్యాంకర్ ఏర్పాటు



మద్దూరు: మద్దూరులోని శ్రీ వెంకటేశ్వర టెంట్ హౌస్‌కు చెందిన వారు మండలంలోని దోరేపల్లిలో సొంత నిధులతో తాగునీటి సరఫరా కోసం ట్యాంకర్‌ను ఏర్పాటుచేశారు. గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని వేసవికాలం మొత్తం ఉచితంగా గ్రామంలో తాగునీటి సరఫరా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ రోజు ట్యాంకర్‌కు పూజల నిర్వహించి నిర్వాహకులు నర్సింహులు, అంజప్ప, శ్రీనివాస్, ట్యాంకర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అరవిందచారి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూరు: మండలంలోని తిప్రాస్‌పల్లిలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ తల్లి కౌసల్య మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఆంజనేయులు, బాలప్ప పాల్గొన్నారు.

వైభవంగా బీరదేవర బండారు ఉత్సవాలు

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో ఆదివారం కొనసాగిన బీరదేవర బండారు ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఈ బండారు ఉత్సవాలను 12సంవత్సరాలకు ఒకమారు నిర్వహిస్తుండడంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలనుంచి నుంచి వేలమంది భక్తులు పూజలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దేవరకద్ర: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో (1978–79 బ్యాచ్) పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మక్తల్ మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 45 ఏళ్ల తరువాత ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు. తమకు పాఠాలు బోధించిన గోపాల్‌రెడ్డి, వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. నాగిరెడ్డి, యజ్ఞభూపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, రాములు, జగదీశ్వర్‌రెడ్డి, సాయిబాబా, జగదీశ్, రామాచారి పాల్గొన్నారు.

అడ్డాకుల: వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం (2003–04వ సంవత్సరం) పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి గురువులు కొండారెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు, శారద, మంజులను ఘనంగా సన్మానించారు. చెన్నకేశవులు, రాజు, రఘు, రమేష్, రామేశ్వరమ్మ, కవిత, సుజాత, సావిత్రి, తిరుపతినాయక్, చందునాయక్, రామాంజనేయులు ఉన్నారు.

ముమ్మరంగా మొక్కల పెంపకం



మాగనూర్ నర్సరీలో ఎదిగిన మొక్కలు

- మండలంలో 16నర్సరీలో పెంపకం
- ఉపాధికూలీలతో పనులు
- జూన్, ఆగస్టు నాటికి సిద్ధం

మాగనూర్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు విరివిగా మొక్కలు నాటి తెలంగాణలో అడవుల శాతం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ మేరకు జూన్‌లో చేపట్టనున్న హరితహారంలో భాగంగా మండలంలో 16నర్సరీలో మొక్కల పెంపకం జోరుగా సాగుతుంది. ఉపాధిహామీ పథకంలో పంచాయతీలో నర్సరీలు, గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నర్సరీ పెంపకం చేపట్టారు. గతరెండు నెలలుగా మొక్కల పెంపకం కొనసాగుతుంది.

మండలంలో 1లక్షల 80వేల మొక్కల పెంపకం..

మండంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను 16నర్సరీలో 1లక్షల 80వేల మొక్కలను పెంచుతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలో దాదాపుగా 40వేల మొక్కలను పెంచుతున్నారు. మండలంలోని 16 గ్రామాల్లో మొక్కలను పెంచుతున్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ జైపాల్‌రెడ్డి, ఈజీఎస్ ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్ ప్రతి రోజు నర్సరీలను పర్యవేక్షిస్తున్నారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.



నర్సరీకి ఏర్పాటు చేసిన గేట్, కంచె

ముమ్మరంగా పనులు..

మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన నర్సరీలో పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మొక్కలు పెంచేందుకు గ్రామ శివారులో రోడ్డు వద్ద నీటి వసతులు ఉన్న పొలాలను ఎంపికచేసి మొక్కల పెంపకం చేపట్టారు. ఇప్పటికే చాలా చోట్ల పాలిథిన్ కవర్లలో మట్టి నింపి మొక్కలను నాటారు. ఎండలు అధికంగా ఉండటంతో మొక్కల సంరక్షణకు పలు చర్యలు చేపట్టారు. మొక్కలకు నీరందించేందుకు రెండు ట్యాంక్‌లను ఏర్పాటుచేశారు. ప్రతి నర్సరీ వద్ద అంచనా బోర్డులను సైతం ఏర్పాటు చేశారు.

వేసవిలో కూలీలకు ఉపాధి..

గత రెండు నెలల నుంచి నర్సరీలో 10మందికి ఉపాధి కల్పించారు. పాలిథిన్ కవర్‌లో మట్టిని నింపడం, మొక్కలు, విత్తనాలు నాటడం, రోజూ ఉదయం, సాయంత్రం నీటి సరఫరా చేయడం, కలుపు తీయడం తదితర పనులను చేస్తున్నారు. వేసవిలో చేతినిండా పనులు దొరకడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి నర్సరీలో 25రకాల మొక్కలు..

ఉపాధిహామీ పథకం, అటవీశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నర్సరీలో దాదాపుగా 25రకాల మొక్కలను పెంచుతున్నారు. 40శాతం టేకు మొక్కలు, 60శాతం ఇతర మొక్కలను పెంచుతున్నారు. టేకుతోపాటు, జామ, దానిమ్మ, నిమ్మ, చింత, వెదురు, మునగ, వేప, సుబాబుల్ తదితర మొక్కలను పెంచుతున్నారు.

జూన్ వరకు అందుబాటులోకి..



మండలంలోని 16 నర్సరీలో పెంచుతున్న మొక్కలు జూన్ నాటికి అందుబాటులోకి వస్తాయి. జూన్–ఆగస్టు మాసంలో వర్షాకాలంలోనే రైతులకు మొక్కలు అందిస్తాం. మండలంలో 16నర్సరీలలో 1లక్షల 80వేల మొక్కలను పెంచుతున్నాం. నరీలపై ప్రత్యేక దృష్టి సారించాం.

– జైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి, ఎంపీడీఓ మాగనూర్

చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం



మండల వ్యాప్తంగా నర్సరీలో మొక్కల పెంపకం జోరుగా సాగుతుంది. ముఖ్యంగా అనుకున్న సమయానికి మొక్కలను సిద్ధంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాం. మొక్కలకు వేసవిని దృష్టిలో ఉంచుకుని చలువ పందిర్లు కూడా ఏర్పాటు చేశాం. హరితహారం పెంచేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం.

– హర్షవర్ధన్, ఇన్‌చార్జి ఏపీఓ, మాగనూర్

జోరుగా ఎన్నికల ప్రచారం..



కోస్గిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరుతూ ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, శ్రీను, బాలేష్, నాయకులు నాగులపల్లి నరేందర్, కూర శ్రీనివాస్, మ్యాకల రాజేష్, మజ్జిగ శేఖర్, కేశవులు, ఆశిరెడ్డి ఉన్నారు.

నర్వ: మండలంలోని గౌడసంఘం సభ్యులు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపాలని ఆదివారం ఆయా గ్రామాల్లోని గౌడ సోదరులను కలిసి అభ్యర్థించారు. ఆంజనేయులుగౌడ్, బల్‌రాంగౌడ్, రామన్‌గౌడ్, సతీష్‌గౌడ్, మహేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

దామరగిద్ద: హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని గెలిపించుకుందామని మండల మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వత్తుగుండ్ల కాంగ్రెస్ నాయకుడు శివవీరారెడ్డి, హన్మంత్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మద్దూరు: పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్–టీఎస్ మద్దతు కాంగ్రెస్‌కే ఇస్తున్నామని ఈ సంఘం దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు మల్లేపోగు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం షాగార్డెన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడి పాపయ్య పిలుపు మేరకు పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు పలుకుతున్నామని పేర్కొన్నారు. నాయకులు డేవిడ్, నర్సింహ, కస్కప్ప, వెంకట్, నర్సింహులు, వెంకటయ్య పాల్గొన్నారు.



దామరగిద్దలో..



మద్దూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్- టీఎస్ నాయకులు

ధన్వాడ: కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని ఇంటింటికీ తిరిగి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్రాములు, నారాయణ, గోరిబాయి తదితరులు ఉన్నారు.

ఊట్కూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విష్ణుమూర్తిగౌడ్, గోపాల్‌రెడ్డి, అబ్దుల్‌ఘని, విగ్నేశ్వరెడ్డి, లింగం పాల్గొన్నారు.

మాగనూర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని పలు గ్రామా ల్లో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ మేరకు.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడారు.. కార్యక్రమంలో వివిధ గ్రామా ల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..



నారాయణపేట: ధన్వాడ మండలం మందిపల్లితాండ మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం సీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ నేతృత్వంలో పేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తుందన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మక్తల్: పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త శ్రీవెంకటేశ్వర ఫంక్షన్‌హాల్ యాజమాని వట్టం రతన్ కుమార్ గుప్తా ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేన కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

మద్దూరు: మండలంలోని హన్మనాయక్ తాండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మద్దూరు సర్పంచ్ దంపతులు అరుణ, వెంకట్‌రాములుగౌడ్, మాజీ ఎంపీపీ మామ బుగ్గప్ప, పరమానందం, హన్మనాయక్ తాండాకు చెందిన సర్పంచ్ భర్త రాజునాయక్, మరికొంత మంది నాయకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

దామరగిద్ద: మండలంలోని ముస్తాపేట్ మాజీ సర్పంచ్ రంగయ్యగౌడ్ మండల నాయకుడు విండో అధ్యక్షుడు ఈదప్ప, కాంగ్రెస్ జిల్లా కా ర్యదర్శి శ్రీనివాస్, శరణ్యనాయక్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరాగా పార్టీ కండువాలతో సత్కరించారు.

మాగనూర్: ఆదివారం మండల పరిధిలోని ఆదివారం నేరడగం మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మద్దూర్‌లో

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కోస్గి: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిదని, ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్ఐ శేఖర్‌గౌడ్ సూచించారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీస్ శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీస్‌శాఖ లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు

ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



కొత్తపల్లిలో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కోస్గి: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. గుండుమాల్ మండల పరిధిలోని బలభద్రాయపల్లిలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. నాయకులు సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి, బాలకిష్టప్ప, ముకుందారెడ్డి, పాండు, రాజు, శ్రీనివాస్, గోవింద్, నర్సింహులు, ఎర్రప్ప పాల్గొన్నారు.

మాగనూర్: మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి, వడ్వాట్ తదితర గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.. మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు రాజుల ఆశిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి ఆదివారం మండలంలోని గుడిగండ్లలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, నర్సిరెడ్డి, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని ఆశన్‌పల్లి, కాన్‌కుర్తి, దామరగిద్ద తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటేయ్యాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్, ధశరత్ మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటేసే బీఆర్ఎస్ ఎంపీ మన్నెశ్రీనివాస్ రెడ్డిని మరోసారి పార్లమెంట్‌కు పంపుదామన్నారు. ఆయాగ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ: కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం హన్మన్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వెంకట్రాములు, నర్సింహులు, నారాయణ, కిష్టప్ప, రాములు, బాలమ్మ, వెంకటమ్మ, కిష్టమ్మ పాల్గొన్నారు. అలాగే మండలంలోని రామకిష్టాయిపల్లిలో మాజీ సర్పంచ్ మాదవరెడ్డి, దామోదర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



కోస్గిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామరగిద్ద మండలం ఆశన్‌పల్లిలో

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

నారాయణపేట: మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 17 వ వార్డులో ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ సంక్షేమ పథకాలను వివరిస్తూ డీకే. అరుణను ఎంపీగా గెలిపించాలని కోరారు. నాయకులు అంబాదాస్ నగరి చేతన్, ఉమాకాంత్, కుమార్ పాల్గొన్నారు.

మాగనూర్: మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని పెగడబండ, ఓబ్లాపూర్, నేరడగం, మాగనూర్, వడ్వాట్, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ మేరకు.. బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. ప్రజలు బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మక్తల్: మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలో బీజేపీ తరపున కౌన్సిలర్ కర్ని లక్ష్మి, చీరాల సత్యనారాయణ ప్రచారం చేశారు. ప్రజలు బీజేపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, కర్నిస్వామి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న మాజీ వైస్ చైర్మన్ నందునామాజీ

మరికల్: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని ప్రచారం చేశారు. తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేణు, రామేశ్వర్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని ఆదివారం మండలంలోని పులిమామిడిలో బీజేపీ నాయకులు కృష్ణచైతన్యరెడ్డి ఇంటింటా ప్రచారం చేసి మాట్లాడారు.. బీజేపీ ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉందని ప్రతి ఒక్కరూ ఎంపీ అభ్యర్థి డీకే అరుణనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి గీతాసెల్ కన్వీనర్ విజయన్‌గౌడ్, నాయకులు మహావీర్, కృష్ణయ్య, ఆంజనేయులు, రఘుపతిరెడ్డి, నాగార్జున్ పాల్గొన్నారు.



మక్తల్‌లో



మాగనూర్‌లో..

అడుగంటిన బోర్లు.. ఎండిన తోటలు

- అడుగంటిన భూగర్భ జలాలు
- మాడిపోతున్న కూరగాయల తోటలు
- దిగుబడి లేక రైతుల ఆందోళన

అమరచింత: అసలే మండుతున్న ఎండలు.. వీటికి తోడు రిజర్వాయర్లు, చెరువులు సైతం నీటి నిల్వలు లేక బీటలు ఏర్పడ్డాయి. దీంతో వ్యవసాయ బోర్లల్లో సైతం భూగర్భ జలాలు అడుగంటడంతో ఆకు కూరలు, కూరగాయల తోటలు ఎండుముఖం పడుతున్నాయి. ఎకరాల కొద్ది సాగుచేసిన కూరగాయల తోటలు కళ్లెదుటే ఎండుతున్నా.. వాటిని కాపాడుకునే ప్రయాత్నాలు చేస్తూ పెట్టిన పెట్టుబడిని సైతం రాబట్టుకోలేని పరిస్థితి సింగంపేట రైతులు ఎదుర్కొంటున్నారు. దీంతో లాభాల సంగతి దేవుడెరుగు.. పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు.

గతానికి భిన్నంగా..

మండలంలోని సింగంపేట గ్రామం చుట్టూ అమరచింత ఎత్తిపోతల కాల్వలు ఉండటంతో గ్రామంలో సీపేజ్ ఉండేది. వ్యవసాయ బోరు మోటార్లు సైతం నిత్యం సాగునీటిని పుష్కలంగా అందించేవి. ప్రస్తుతం ఎత్తిపోతలకు క్రాఫ్ హాలీడే ఇవ్వడంతో సీపేజ్‌తో పాటు భూగర్భ జలాలు పడిపోవడంతో వ్యవసాయ బోరు మోటార్లు సైతం వ్యవసాయానికి సాగునీటిని అందించలేక పోతున్నాయి.

200 ఎకరాల్లో కూరగాయల సాగు

సింగంపేటలో రైతులు అత్యధికంగా ఆకు కూరలు, కూరగాయల సాగుపైనే ఆధారపడి జీవిస్తుంటారు. యాసంగి, వానాకాలం పంటల సమయం అనే తేడా లేకుండా సుమారు గ్రామం మొత్తంలో 200 ఎకరాలపైనే ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. తాము పండించిన కూరగాయలను ఆత్మకూర్, అమరచింత, నర్వ, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లో జరిగే వారాంతపు సంతలతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా విక్రయాలు సాగిస్తుంటారు.



సింగంపేట శివారులో ఎండిన వంకాయ తోట

ఎకరానికి రూ.25వేల నష్టం

ఆకుకూరలతో పాటు వివిధ రకాల కూరగాయల సాగు కోసం ఎకరానికి రూ.25వేల నుంచి 30 వేల వరకు ఖర్చవుతుంది. కానీ వేసవి కాలం కావడం భూగర్భ జలాలు పడిపోవడం కారణంగా పెట్టిన పెట్టుబడి నేలపాలైందని రైతులు పాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కూరగాయలు సాగుచేస్తున్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

రెండున్నర ఎకరాల్లో..



రెండున్నర ఎకరాల్లో వంకాయ, చిక్కుడు, టమాటతో పాటు ఆకు కూరలను సాగు చేశాను. ఎకరానికి రూ.30 వేల పెట్టుబడి పెట్టాం. కానీ ప్రస్తుతం సాగునీరు లేకపోవడంతో పంట ఎండిపోతుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్ల నుంచి చుక్క నీరు బయటి రావడం లేదు. దీంతో పంట పూర్తిగా ఎండిపోయి రూ.లక్ష నష్టం కలిగించింది.

– రఘు, రైతు, సింగంపేట

ఆకు కూరల సాగుతో..



బోరు మోటార్ ఉండడంతో మూడు ఎకరాల పొలంలో ఆకుకూరలను పండించి జీవనోపాధి పొందుతున్నాం. ప్రస్తుతం పాలకూర, గోంగూర, తోటకూరలతో పాటు ఇతర కూరగాయల సాగు చేశాను. టమాట తోటకు నీరు అందకపోవడంతో ఎండిపోయింది. ఆకుకూరల పంటలు సైతం ఎండిపోతున్నాయి. దీంతో ఈసారి రూ.రెండున్నర లక్షల పెట్టుబడి నేలపాలైంది. ప్రభుత్వం దయతలచి ఆదుకోవాలి.

– ఊశన్న, రైతు, సింగంపేట

రామారావు ఆశయ సాధనకు కృషిచేస్తాం



నారాయణపేట రూరల్: అరుణోదయ రామారావు స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు అన్నారు. ఆదివారం స్థానిక భగత్‌సింగ్ భవన్‌లో రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణపై ఉద్యమాన్ని నడిపించిన మహానుభావుడని, పేదలకు అండగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, నర్సింహ, రాము, సాయికుమార్, మారుతి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్ గ్రామంలో నాభిశిలా (బొడ్రాయి) విగ్రహం, పోచమ్మ తల్లి విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు ఉత్సవాలు కొనసాగుతూ వస్తున్నాయి. అర్చకులు వెంకుశాస్త్రి సమక్షంలో శుక్రవారం విగ్రహాల శోభయాత్ర అనంతరం మహాగణపతి పూజ, పుణ్యావచనం, కలశపూజ, జలాదివాసము, శనివారం ఆవాయిత దేవాత షోడషపూజ, పుష్పాదివాసం, మహాయజ్ఞం, సాయంత్రం శయ్యాదివాసము, నిద్రాకలశ పూజ నిర్వహించారు. ఆదివారం ఆడపడుచుల మంగళహారతుల మధ్య బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన, పోచమ్మతల్లి మూర్తి స్థాపన, అమ్మవారి అలంకరణ, వడినింపే కార్యక్రమం, పూర్ణాహుతి మహానైవేద్యం, ఆశీర్వచనం నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు సత్యయాదవ్, ఈదప్ప, శ్రీనివాస్, శరణ్‌నాయక్, సత్యనారాయణ గోపాల్‌రావ్, పాల్గొన్నారు.



పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



మంగళహారతులతో ఆలయానికి చేరుకుంటున్న మహిళలు